# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# మాదిరి మదింపు పత్రం
# యూనిట్ పరీక్ష

సమయం : 50 ని॥

విద్యార్థి పేరు : ......................  విషయం : తెలుగు

రోల్ నెంబర్ : ........................  తరగతి : 4వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

## I. "తెలుగు వెలుగులు" గేయాన్ని విని, కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి?

1. ఈ గేయం దేన్ని గురించి చెబుతుంది?
2. మన జాతి ఇప్పుడెలా ఉంది?
3. వీరవనితలని ఎవరిని అంటారు? నీకు తెలిసిన వీరవనితల పేర్లు చెప్పండి?

## II. కింది పేరా చదవండి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

కిరణ్, తరుణ్‌లు ఇద్దరు మంచి మిత్రులు. వారు నాలుగవ తరగతి చదువుతున్నారు. ఒక రోజు వాళ్ళిద్దరూ బడి నుంచి ఇంటికి వస్తుండగా దారిలో ఒక ఇంట్లో ఎవరో బాధతో మూలుగుతున్నట్లు వారికి వినబడింది. వెంటనే ఇద్దరూ కలిసి ఇంట్లోకి వెళ్ళారు. లోపల మంచం పైన తీవ్ర అనారోగ్యంతో ఓ వృద్ధురాలు బాధపడుతోంది. ఆ ఇల్లంతా చాలా అపరిశుభ్రంగా ఉంది. వెంటనే ఆమెకు వాళ్ళు తమ దగ్గర ఉన్న మంచి నీళ్ళు తాగించారు.

1. నీ మిత్రుల పేర్లు రాయండి.
2. వృద్ధురాలి ఆరోగ్యం ఎలా ఉంది? కారణాలు ఏమిటి?
3. కిరణ్, తరుణ్‌ల స్థానంలో మీరుంటే ఏం చేసేవారు?

## III ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించి రాయండి?

1. మన రాష్ట్రం అన్నపూర్ణగా ఎందుకు ప్రసిద్ధి గాంచింది?
2. మిత్రలాభం కథను సొంత మాటల్లో రాయండి.
3. మీరు ఇతరులకు చేసిన సహాయం గురించి రాయండి.

## IV కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

1. ఈ కింది పట్టికలో స్త్రీల పేర్లు దాగి ఉన్నాయి. వెతికి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| బా | ల | చం | ద్రు | డు |
| మొ | గు | ర | జా | డ |
| ల్ల | వ | రు | ద్రు | మ్మ |
| మాం | చా | ల | సీ | త |

1. .................
2. .................
3. .................
4. .................
5. .................

2. కింది వాక్యాన్ని చదవండి. గీతగీసిన పదాలకు వచనాన్ని మార్చి రాయండి.

   <u>కవి</u> <u>కావ్యాన్ని</u> <u>రాశాడు</u>

3. కింది వాక్యాన్ని చదివి, వ్యతిరేక వాక్యంగా మార్చి రాయండి.

   వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతోంది.

## V. ఈ కింది పేరాను చదవండి. దానికి తగిన చిత్రం గీయండి.

రెండు కొండల మధ్య సూర్యుడు ఎర్రని కాంతితో ఉదయిస్తున్నాడు. ఆ సమయాన చెట్టు మీద ఉన్న పక్షులు ఆకాశంలో ఎగురుతున్నాయి. కొండ ప్రక్కన ప్రవహించే నదిలో పడవలు ప్రయాణిస్తున్నాయి.

## VI. పరోపకారం పాఠంలో కిరణ్, తరుణ్ వృద్ధురాలికి సేవ చేసి మంచి పేరు తెచ్చుకున్నారు కదా! అలాగే మీరు ఏఏ మంచి పనులు చేస్తే అమ్మ, నాన్నలు మెచ్చుకొంటారో రాయండి. (కనీసము మూడు మంచి పనులు)

## VII. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

1. కింది పదాలు చదవండి, వీటిలో ఒత్తు ఉన్న అక్షరాలకు కింద గీత గీయండి.
   కప్ప, రచ్చబండ, కొత్త దుత్త
2. మీకు తెలిసిన ఏవైనా మూడు సంయుక్త పదాలు రాయండి.
3. “తాతయ్య గుడికి <u>వెళ్ళాడు</u>”

ఈ వాక్యంలో గీతగీసిన పదాన్ని క్రియ అంటాం కదా! ఇలాంటి క్రియా పదాలు ఉన్న 3 వాక్యాలు రాయండి.